A1TV NEWS

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 59 సోమవారం - 28-ఆగస్ట్ - 2023 పేజీలు 4. వేల :4 /



# కేసీఆర్ పాలనకు నూకలు చెల్లాయి

## అమిత్ షా

- ఖమ్మంలో రైతు గోస-బీజేపీ భరోసా సభ
- హాజరైన కేంద్ర హోంమంత్రి అమిత్ షా
- తెలంగాణ కలను బీఆర్ఎస్ నాశనం చేసిందని ఆగ్రహం
- కారు స్టీరింగ్ ఒవైసీ చేతిలో ఉందని వెల్లడి
- వచ్చే ఎన్నికల్లో గెలిచేది బీజేపీనే అని ధీమా



ఖమ్మం: కేసీఆర్ సర్కారు తిరోగమనం ప్రారంభమైందని.. త్వరలో తెలంగాణలో కమలం వికసిస్తుందని కేంద్ర మంత్రి అమిత్ షా అన్నారు. రాష్ట్రంలో భారాసకు తామే ప్రత్యామ్నాయం అంటూ చెప్పుకొస్తున్న భారతీయ జనతా పార్టీ అందుకు అనుగుణంగా సత్తా చాటేలా ఖమ్మం గడ్డ నుంచి శాసనసభ ఎన్నికలకు సమరశంఖం పూరించింది.ఖమ్మంలో ఆదివారం నిర్వహించిన 'రైతు గోస- భాజపా భరోసా' భారీ బహిరంగ సభకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. భాజపా ఫ్లెక్సీలు, హోర్డింగులు, కటౌట్లతో ఖమ్మం నగరం కాషాయమయంగా మారింది.ఖమ్మం సభలో అమిత్ షా మాట్లాడుతూ... 'కేసీఆర్ పాలనకు నూకలు చెల్లాయి. కాంగ్రెస్ సోనియా కుటుంబం కోసం, భారాస కల్వకుంట్ల కుటుంబం కోసం చేస్తున్నాయి. భద్రాచలం దక్షిణ అయోధ్యగా పేరుగాంచింది. శ్రీరామనవమికి పాలకులు వస్త్రాలు సమర్పించే సంప్రదాయాన్ని కేసీఆర్ విస్మరించారు. కేసీఆర్ కారు భద్రాచలం వెళ్తుంది కానీ ఆలయం వరకు వెళ్లదు. కేసీఆర్ కారు స్టీరింగ్ ఎంఐఎం నేత ఒవైసీ చేతుల్లో ఉంది. కేసీఆర్ గారూ.. గుర్తు పెట్టుకోండి. ఇక మీ కారు భద్రాచలం వెళ్లాల్సిన అవసరం లేదు. త్వరలోనే భాజపా సీఎం భద్రాచలం వెళ్లి స్వామికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. ఎంఐఎం చేతిలో స్టీరింగ్ ఉన్న కారు మనకు కావాలా? తెలంగాణ విమోచనకు పోరాడినా స్వాతంత్ర్య యోధులకు నివాళులర్పిస్తున్నా. హైదరాబాద్ విముక్తికి 75 ఏళ్లు నిండాయి. తెలంగాణ అమరవీరుల కలలను కేసీఆర్ కల్లలు చేశారు. కేసీఆర్, భాజపా ఏకమవుతాయని ఖర్గే అబద్ధాలు చెబుతున్నారు. కేసీఆర్ పక్కన ఒవైసీ ఉన్నారన్న సంగతి అందరికీ తెలిసిందే. కేసీఆర్, ఒవైసీతో భాజపా కలిసే ప్రసక్తే లేదు. భాజపా.. ఒవైసీతో పాటు వెళ్తుందా? మీరే చెప్పండి. రైతు, దళిత, మహిళా వ్యతిరేక కేసీఆర్ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో సాగనంపాలి" అని అమిత్ షా అన్నారు.

### కేసీఆర్ పాలనలో వ్యవసాయం దండగ అనే పరిస్థితి వచ్చింది: కిషన్‌రెడ్డి



కేసీఆర్ పాలనలో వ్యవసాయం దండుగ అనే పరిస్థితి ఏర్పడిందని కేంద్రమంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. వరి వేయవద్దని కేసీఆర్ ప్రభుత్వమే చెబుతోందన్నారు. రైతులకు వ్యవసాయ సబ్సిడీలు, వ్యవసాయ రుణాలు పావలా వడ్డీకి ఇవ్వట్లేదన్నారు. ఎన్నికలకు ముందు తూతూ మంత్రంగా రైతు రుణాలు మాఫీ చేస్తున్నారని విమర్శించారు. కల్తీ సీడ్ బౌల్‌గా తెలంగాణ మారే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. తొమ్మిదేళ్లుగా కేసీఆర్ సర్కారు పంటల బీమా పథకం అమలు చేయట్లేదన్నారు. రైతుల ఆత్మహత్యల్లో 75శాతం మంది కౌలురైతులే ఉన్నారని కిషన్‌రెడ్డి వెల్లడించారు.
కోటి ఎకరాలకు సాగునీరు అందిస్తామన్న కేసీఆర్ హామీ ఏమైందని ప్రశ్నించారు. భాజపాకు అధికారమిస్తే రైతుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఖమ్మం గడ్డ నుంచి రైతులకు భరోసా కల్పిస్తున్నామన్నారు. రజాకార్ల సమయంలో హిందువులను ఎలా ఊచకోత కోశారో మనకు తెలుసన్న కిషన్‌రెడ్డి .. కాంగ్రెస్, భారాస రెండూ కుటుంబ పార్టీలేనని విమర్శించారు. భారాసకు ఓటేస్తే కాంగ్రెస్‌కు ఓటేసినట్టేనని.. భారాస, కాంగ్రెస్ దేనికి ఓటేసినా మజ్లిస్‌కు ఓటేసినట్టేనని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు

# నేడు నగరిలో సీఎం జగన్ సభ...

విద్యాదీవెన నిధుల విడుదల



ఏపీ సీఎం జగన్ (ఆగస్టు 28) చిత్తూరు జిల్లా నగరిలో పర్యటించనున్నారు. నగరిలో భారీ బహిరంగ సభకు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా జగనన్న విద్యాదీవెన మూడో విడత నిధులు విడుదల చేయనున్నారు. బటన్ నొక్కి నేరుగా తల్లుల ఖాతాల్లోకి నిధులు బదిలీ చేయనున్నారు. సోమవారం ఉదయం 8.30 గంటలకు తాడేపల్లి నుంచి బయల్దేరనున్నారు. నగరి మంత్రి రోజా సొంత నియోజకవర్గం కావడంతో సీఎం జగన్ కు అదిరిపోయే రీతిలో స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దాంతో అందరి దృష్టి సీఎం జగన్ నగరి పర్యటనపై పడింది.

# కాంగ్రెస్‌తో పొత్తుకు రెడీ.. కాకపోతే..:


కూనంనేని సాంబశివరావు



**కాంగ్రెస్ తెలంగాణ ఇన్‌చార్జ్ మాణిక్‌రావ్రేతో సీపీఐ నేతల భేటీ**
**తమకు నాలుగు సీట్లు ఇవ్వాలని కోరిన నేతలు**
**రెండు సీట్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ ఓకే**
**మూడు ఇస్తే పొత్తుకు సిద్ధమన్న కూనంనేని**

అభ్యర్థుల ప్రకటనతో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోరును బీఆర్ఎస్ ప్రారంభించింది. బీఆర్ఎస్‌తో పొత్తు కోసం చివరి దాకా ఎదురుచూసిన కమ్యూనిస్టు పార్టీలు ఇప్పుడు ప్రత్యామ్నాయాల వైపు చూస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ రోజు కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జ్ మాణిక్‌రావ్రేతో సీపీఐ నేతలు భేటీ అయ్యారు. తమకు నాలుగు సీట్లు ఇవ్వాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎదుట సీపీఐ నేతలు ప్రతిపాదన పెట్టినట్లు సమాచారం. మునుగోడు, హుస్నాబాద్, బెల్లంపల్లి, కొత్తగూడెం స్థానాలను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కోరారు.అయితే వీటిలో మునుగోడు, హుస్నాబాద్ సీట్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ సుముఖత వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఒక ఎమ్మెల్సీ సీటు ఇస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం. దీంతో మూడు స్థానాలను కేటాయిస్తే పొత్తుకు తాము సిద్ధమని సాంబశివరావు చెప్పినట్లు తెలుస్తోంది

# ఢిల్లీలో నేడు కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలవనున్న చంద్రబాబు



టీడీపీ అధినేత చంద్రబాబు, నందమూరి కుటుంబ సభ్యులు ఢిల్లీ చేరుకున్నారు. ఢిల్లీలో (ఆగస్టు 28) ఎన్టీఆర్ చిత్రంతో ముద్రించిన రూ.100 నాణెం ఆవిష్కరించనున్నారు. రాష్ట్రపతి భవన్ లో జరిగే ఈ కార్యక్రమానికి చంద్రబాబు, నందమూరి కుటుంబ సభ్యులు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరుకానున్నారు.

ఇక, తన ఢిల్లీ పర్యటన సందర్భంగా చంద్రబాబు రేపు కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలవనున్నారు. ఏపీలో భారీ ఎత్తున బోగస్ ఓట్లు నమోదు చేస్తున్నారని, పెద్ద సంఖ్యలో అర్హులైన వారి ఓట్లను తొలగిస్తున్నారని చంద్రబాబు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయనున్నారు. ఇటీవల టీడీపీ నేతలు దొంగ ఓట్ల అంశంపై ఫిర్యాదులు చేయగా, స్పందించిన ఎన్నికల సంఘం ఉరవకొండ నియోజకవర్గానికి సంబంధించి కీలక చర్యలు తీసుకుంది. రిటర్నింగ్ అధికారిని సస్పెండ్ చేయాలని సీఎస్ కు ఆదేశాలు ఇచ్చింది.

# ఇబ్బంది కలిగిస్తున్నందుకు క్షమించండి..

## ఢిల్లీ వాసులకు ప్రధాని మోదీ విజ్ఞప్తి!

**జీ20 సదస్సు కోసం ఢిల్లీలో ట్రాఫిక్ ఆంక్షలు**

**పలు రూట్లలో వాహనాల దారిమళ్లింపు**

**అసౌకర్యం కలుగుతుందంటూ ముందే క్షమాపణ అడిగిన ప్రధాని**



జీ20 దేశాల సదస్సు సందర్భంగా వచ్చే నెలలో ఢిల్లీ ప్రజలకు అసౌకర్యం కలగవచ్చని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. దేశవిదేశాల నుంచి అతిథుల కోసం ఢిల్లీలో ట్రాఫిక్ ఆంక్షలు విధించాల్సి వస్తుందని, దీనివల్ల ఇబ్బంది తప్పదని అన్నారు. అందుకే ముందుగానే ఢిల్లీ వాసులను క్షమాపణ కోరుతున్నానని ఆయన వివరించారు. ఈమేరకు బెంగళూరు నుంచి ఢిల్లీకి చేరుకున్న ప్రధాని నరేంద్ర మోదీ ఎయిర్ పోర్ట్ లో మీడియాకు ఈ వివరాలను వెల్లడించారు.సెప్టెంబర్ 7, 8, 9 తేదీలలో ఢిల్లీలో జీ20 సమిట్ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు ప్రపంచ నేతలు ఢిల్లీకి వస్తారని చెప్పారు. దేశంలోని వివిధ నగరాలలో జీ20 సమిట్ కార్యక్రమాలు జరిగాయని, వచ్చే నెలలో ఢిల్లీలో జరగబోయే కార్యక్రమాలతో సదస్సు ముగుస్తుందని మోదీ వివరించారు. ఈ సదస్సును విజయవంతం చేయాలంటూ ఢిల్లీ ప్రజలకు ఈ సందర్భంగా ప్రధాని పిలుపునిచ్చారు. ప్రపంచ నేతలకు ఆతిథ్యం ఇచ్చే క్రమంలో దేశ ప్రతిష్ఠపై ప్రభావం పడకుండా చూసుకోవాలని కోరారు.

# విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఇద్దరు సచివాలయ ఉద్యోగులను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్.

## -ముగ్గురు వార్డ్ అడ్మిన్లకు షో కాజ్ నోటీసులు జారీ

## -నంద్యాలమున్సిపల్ కమిషనర్ కు షో కాజ్ నోటీస్ జారీ

ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 27:
నంద్యాల పట్టణంలోని వార్డు సచివాలయాల్లో విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ... గైరు హాజరైన ఇద్దరు వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేయడంతో పాటు మరో ముగ్గురికి షో కాజ్ నోటీసులు జారీ చేశామని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కాలంలో తాను గ్రామ, వార్డు సచివాలయాల తనిఖీ సమయంలో సచివాలయాల్లోని సిబ్బంది విధులకు ఆలస్యంగా హాజరు కావడంతో పాటు మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించాల్సిన స్పందన కార్యక్రమంపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరు గమనించడమైందన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న నేపథ్యంలో సచివాలయ సిబ్బంది స్పందన కార్యక్రమాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ మొక్కుబడి రీతిలో వ్యవహరించడం జరుగుతోందన్నారు.

ఈ క్రమంలో భాగంగా ఈనెల 21 నుండి 26 వరకు వారం రోజులపాటు ప్రతిరోజు నిర్వహించాల్సిన స్పందన కార్యక్రమంలో హాజరు శాతాన్ని పరిగణలోకి తీసుకోవడం జరిగిందన్నారు. స్పందన కార్యక్రమాన్ని నిర్వహించాల్సిన బాధ్యత వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలదే అయినప్పటికీ గైర్హాజరై విధులలో అలసత్వం వహించిన ఇద్దరు సెక్రటరీలను సస్పెండ్ చేయడంతో పాటు ముగ్గురు సెక్రటరీలకు షోకాజ్ నోటీసులు జారీ చేశామన్నారు. ఇందులో నంద్యాల పట్టణంలోని లలిత నగర్ సచివాలయ వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ టి.బాబావలి, సలీం నగర్ సచివాలయ అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ ఎం. సుధాకర్ రెడ్డిల హాజరు సరిగా లేకపోవడంతో సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశామని కలెక్టర్ తెలిపారు.

అలాగే జగజ్జనని నగర్ సచివాలయ వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ ఎస్. అజమతుల్లా, నూనెపల్లి హరిజనవాడ సచివాలయ వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ ఎన్. నారాయణ, వైఎస్సార్ నగర్ సచివాలయ వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ కె. జస్వంత్ బాబులకు సంజాయిషీ నిమిత్తం షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

సచివాలయ వెబ్‌సైట్‌లోని అందుబాటులో ఉన్న ఆన్‌లైన్ నివేదికల ప్రకారం మున్సిపాలిటీ పరిధిలోని సచివాలయం సిబ్బంది తరచూ



గైర్హాజరవుతున్నారని, సమయానికి రావడం లేదని గత ఆరు నెలల కాలంలో సంబంధిత సచివాలయాల్లో ఒకసారి కూడా తనిఖీ చేయకపోవడం, స్పందన ఫిర్యాదులను ఎస్ ఎల్ ఏ సమయంలో పరిష్కరించక పోవడం, ఏపీ మీసేవ పోర్టల్‌కు సంబంధించిన 21 సేవలు ఎస్ ఎల్ ఏ దాటి పెండింగ్‌లో ఉన్న కారణంగా సంజాయిషీ కోరుతూ సి. రవి చంద్రారెడ్డి, మున్సిపల్ కమిషనర్, నంద్యాల వారికి షోకాజ్ నోటీస్ జారీ చేసినట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# మహానందీశ్వరుని దర్శించుకున్న ఎమ్మెల్యే శిల్పా.

అంధ్రప్రగతి మహనంది ఆగస్టు 27:
మహానంది క్షేత్రంలో కొలువైన శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామివారిని శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి దంపతులు ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. వీరికి ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి, చైర్మన్ కొమ్మా మహేశ్వర్ రెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లకు కుంకుమార్చన అభిషేకం తదితర పూజలు నిర్వహించుకున్నారు.పూజల అనంతరం ఈవో శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి జ్ఞాపికను అందజేయగా,వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి,తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం ఆలయానికి వచ్చే భక్తులు అతి ఇష్టంగా స్వీకరించే వడ ప్రసాదాన్ని విక్రయించేవారు. కొన్ని సంవత్సరాలుగా నిలిపివేశారు. ఈ విషయం మీద దేవస్థానం పాలక మండలి సభ్యులు, ఆలయ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని నేటి నుండి వడ ప్రసాదాన్ని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి చేతుల మీదుగా పునః ప్రారంభించారు.అంతే కాకుండా భక్తులకు స్వామి వారి నిజ స్వరూప దర్శనం సమయాన్ని పెంచుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు.అనంతరం
మహానంది గ్రామంలోని రూ.20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను, ఎస్వీఆర్ కళ్యాణ మండపంను ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ రాంభూపాల్ రెడ్డి, మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని, ఎంపీడీవో శివ నాగజ్యోతి, వైసిపి నాయకులు భూమా సుబ్బరామయ్య, ఒంటెద్దు వీరారెడ్డి, కొండా మధుసూదన్ రెడ్డి, గజ్జ పెద్ద పకీరయ్య, ఆలయ అధికారులు, సిబ్బంది, ధర్మకర్త మండలి సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



# డా.బిఆర్. అంబేద్కర్ విగ్రహంపై అనుచిత వాక్యాలు రాసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

ఆంధ్ర ప్రగతి చిప్పగిరి ఆగస్టు 27:
చిప్పగిరి మండలం నేమకల్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహంపై అనుచిత వాక్యాలు రాసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మాల మహానాడు కర్నూలు జిల్లా అధ్యక్షులు జి మహానంది ఆదోనిలో విలేకరుల సమావేశంలో ప్రకటన ద్వారా తెలియజేశారు.భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహంపై అనుచిత వ్యాఖ్యలు రాయడం శోచనీయమని అన్నారు. దేశంలో రోజురోజుకు దళితులు పైన మహిళల పైన అత్యాచారాలు మానభంగాలు పెరిగిపోతున్నాయని వాటిని అరికట్టడంలో ప్రభుత్వ యంత్రాంగం గోరంగా విఫలమైతుందని వారన్నారు. అంబేద్కర్ విగ్రహాలు ఉన్నచోటల సీసీ కెమెరాలు అమర్చివిగ్రహాలకు క్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు విషయాన్ని జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్తామని ఆయన ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. కార్యక్రమంలో పరి మండల కన్వీనర్ భరత్. నరసింహులు. సురేష్ రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సాఫ్ట్ టెన్నిస్ అధ్యక్షుడిగా అమర్నాథ్ రెడ్డి.

అంధ్రప్రగతి కర్నూలు ఆగస్టు27:
పట్టణంలోని దివ్య రెసిడెన్సిలో ఆదివారం జరిగిన కర్నూలు జిల్లా సాఫ్ట్ టెన్నిస్ కార్యవర్గ సమావేశంలో జిల్లా అధ్యక్షుడిగా అమర్నాథ్ రెడ్డి జిల్లా అధ్యక్షుడు గా ఏకగ్రీవం అయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. సీనియర్ ఉపాధ్యక్షుడిగా కేదార్నాథ్, కార్యదర్శిగా నవీన్ కుమార్ , సంయుక్త కార్యదర్శులుగా రోహిత్, గీతాంజలి ,కోశాధికారిగా వెంకటేశ్వరమ్మ, కార్యవర్గ సభ్యులుగా మహేష్ బాబు, లక్ష్మీకాంత రెడ్డిలు ఎన్నుకున్నట్టు



తెలిపారు. ఎన్నికల అధికారిగా సుదీర్ , జిల్లా ఒలంపిక్ సంఘం నుంచి అబ్జర్వర్ గా నాగరత్నమయ్య , రాష్ట్ర సంఘం అబ్జర్వర్ గా రేవంత్, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ నుంచి కాశీ రావు హాజరయ్యారు. నూతన అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో సాఫ్ట్ టెన్నిస్ అభివృద్ధి చేయడం కోసం జిల్లాలో సెప్టెంబర్ నెల లో రాష్ట్రస్థాయి సాఫ్ట్ టెన్నిస్ పోటీలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.

# గద్దర్ సంస్మరణ సభను జయప్రదం చేయండి.

ఆంధ్ర ప్రగతి గుంటూరు ఆగస్టు 27:
గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో సోమవారం మధ్యాహ్నం జరిగే ప్రజా యుద్ధ నౌక గద్దర్ సంస్కరణ సభను జయప్రదం చేయాలని పలు పార్టీ, ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం సత్తెనపల్లి తాలూకా సెంటర్‌అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన గోడ చిత్రాల ఆవిష్కరణలో నాయకులు మాట్లాడారు.




వీసికె పార్టీ జాతీయ అధ్యక్షులు పార్లమెంట్ సభ్యులు తిరుమా వళవన్, సినీ దర్శక, నిర్మాత నటులు ఆర్.నారాయణ మూర్తి, గోరేటి వెంకన్న, విమలక్క, నూకతోటి శరత్ తదితరులు పాల్గొననున్నట్లుగా వారు చెప్పారు. అభిమానులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దళిత మహాసభ రాష్ట్ర ప్రచార కార్యదర్శి. కోరబండి బాబురావు, జై భీమ్ భారత్ పార్టీ(జేబీపీ) పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ ,వీ సీ కే పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు సూర్య వీరయ్య, న్యాయవాది బుర్రి నాగేశ్వరరావు,అంబేద్కర్ యువజన సంఘం సత్తెనపల్లి నియోజకవర్గ అధ్యక్షులు జిల్లెల్ల పాల్ రాజ్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# ఈ నెల 28 వ తేదీ వైఎస్సార్ సెంటినరీ హాలులో "జగనన్నకు చెబుదాం - స్పందన" కార్యక్రమం

### -జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్

ఆంధ్రప్రగతి నంద్యాల,ఆగస్టు 27:
ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు ఈ సోమవారం (28-08-23) నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో వినూత్న తరహాలో "జగనన్నకు చెబుదాం - స్పందన" కార్యక్రమం ఉంటుందని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే స్పందన కార్యక్రమానికి ఆగస్టు 28 వ తేదీ ఉదయం 9-30 గంటలకు జిల్లాధికారులందరూ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడా యథాతథంగా "జగనన్నకు చెబుదాం - స్పందన" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కస్తూర్బా పాఠశాలలో మొక్కలు నాటిన రెడ్ క్రాస్ జిల్లా కమిటీ సభ్యులు.




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 27:
జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్ మనజీర్ జిలాని సామున్ ఆదేశాలతో నంద్యాల పట్టణ శివారులోని వైస్సార్ నగర్ నందు గల కస్తూర్బా పాఠశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యవర్గ సభ్యుడు, ప్రభుత్వ ఉపాధ్యాయులు మద్దిలేటి ఆధ్వర్యంలో రక్తదానము, పర్యావరణము, పచ్చదనం-పరిశుభ్రత తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి కల్పించడం జరిగిందని రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు . ఈ కార్యక్రమంలో కస్తూర్బా ప్రిన్సిపాల్ రమా రెడ్డి, రెడ్ క్రాస్ లైఫ్ మెంబర్స్ ప్రభుత్వ ఉపాధ్యాయులు ఆంజనేయులు, నూర్ భాషా, రెడ్ క్రాస్ డి ఎఫ్ఓ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో విద్యార్థుల సహకారంతో మద్దిలేటి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మద్దిలేటి మాట్లాడుతూ రక్తదానం గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అలాగే రక్తదానంపై ఉండే అపోహలు, అనుమానాలు మన కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు తొలగించి రక్తదాన ఉద్యమానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రతి ఒక్కరు పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటాలని పచ్చదనం పరిశుభ్రతకు తోడ్పడాలని పర్యావరణ పరిరక్షణ కోసం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలలో కళాశాలలో కార్యక్రమాలు ఏర్పాటుకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అధికారుల సహకారంతో పటిష్ఠ ప్రణాళికను తయారుచేసే ఆలోచనలో ఉన్నామని తెలియజేశారు

# జనసైనికులకు క్రియాశీలక సభ్యత కిట్లను పంపిణీ.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 27:
నంద్యాల జిల్లా జనసేన నాయకులు పిడతల సుధాకర్ జనసైనికులకు క్రియాశీలక సభ్యత్వ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పార్టీలు ప్రభుత్వంలోకి వచ్చాక తమ కార్యకర్తలకు, నాయకులకు భరోసా ఇస్తుందని కానీ జనసేన పార్టీ మాత్రం తమ నాయకులకు, కార్యకర్తలకు ప్రమాదం జరిగిన , ప్రమాదవశాత్తు ఏమైనా జరిగిన ముందస్తు భరోసా ఇస్తుందని తెలిపారు. ప్రమాదం జరుగుతే 50 వేలు, మరణిస్తే 5 లక్షలు బీమా చేస్తుందని తెలిపారు. ప్రతి పవన్ కళ్యాణ్ అభిమాని ఆయన నటించే సినిమాల కోసమే కాకుండా, పార్టీ కోసం తమ వంతు ఒకరోజు జీతం జనసేన పార్టీ కోసం చెల్లించాలని తన అభిమానులకు ,కార్యకర్తలకు, నాయకులకు జనసేన పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశారు. దాదాపు 1000 మందికి పైగా సభ్యత కిట్లను పంపిణీ చేశామని, ప్రతి ఒక్క జనసేన నాయకుడు తమ వీధిలో గ్రామాల్లో పట్టణాలలో ఉండే ఓటర్లను చైతన్యవంతులుగా చేయాలని జనసేన నాయకులు పిడతల సుధాకర్ కోరారు.
ఈ కార్యక్రమంలో రవి, సందీప్ సురేష్ సాయి తదితర జనసేన నాయకులు పాల్గొన్నారు.



# పంట పొలాలు ఎండిపోయి నష్టం వస్తే ఆత్మహత్య లే మాకు దారి.

-సింగరాజు పల్లె గ్రామ రైతులు



**-చెరువు పైన పొలాలు వాన లేక చెరువు నీళ్లు ఇవ్వక ఎండిపోతున్నాయి.**

**వర్షాలు పడితే పంటలు పండించుకోండి పడకపోతే అప్పుల బాధతో చావండి.**

**-చెరువు పైన పొలాలకి నీళ్లు ఇవ్వవము..... అధికారులు**

ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు ఆగస్టు 27:.
నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం సింగరాజు పల్లె గ్రామంలో గంగ రేవు చెరువులో నీళ్లు చెరువు క్రింద ఉన్న పొలాలకు నీళ్ల పంపిణీ చేయడం ద్వారా చెరువు క్రింద పంట పొలాలు పంటలు పండుతాయి కానీ అదే గ్రామానికి చెందిన రైతులకు చెరువు పైన

చిన్న సన్నకారు రైతులు ఉన్నారు వారు అప్పులు తెచ్చి పంటలకు వేలకు వేలు పెట్టుబడి పెట్టి విత్తనాలు వేశారు కానీ వానలు లేక కళ్ళముందే పంటలు ఎండిపోతున్నాయి రైతులు కంటతడి పెట్టారు. ప్రక్కన చెరువు నిండ నీళ్ళు ఉండి కూడా ర చేరుపైన ఉన్న రైతు పొలాలకు నీళ్లు ఇవ్వడం లేదు అని మనోవేదనకు తెలియచేశారు వానలు లేక వేసిన పంటలు భూమిపాలు అవుతున్నాయి అని మానవతా దృక్పథంతో ఆలోచించి కట్ట క్రింద ఉన్న పొలాలకు కట్ట పైన ఉన్న పొలాలకు నీళ్లు అందేలా చూడాలని రైతులు తెలియచేశారు కట్ట పైన పొలాలకు చెరువు నీళ్లు ఇవ్వక వానలు పడక పంటలు నష్టం వస్తే చేసిన అప్పుల బాధలు తట్టుకోలేక ఆత్మహత్య లే దారి అని తెలియచేశారు. కానీ అదే జరిగితే అది రైతుల ఆత్మహత్యలు కావు అధికారుల నిర్లక్ష్యం ఉండి నీళ్లు ఇవ్వనందుకు ప్రభుత్వ అత్యలే అని రైతులు కంట తడితో వారి బాధలను తెలియచేశారు.





## ఆర్థిక సహాయం చేసిన నీలం మధు

బొల్లారం) పటాన్ చెరువు నియోజకవర్గం బొల్లారం మున్సిపాలిటీలో ఎస్సీ కాలనీకి చెందిన సిహెచ్ ప్రసాద్ అను వ్యక్తి మరణించడం వల్ల ఈ విషయం తెలుసుకున్న పటాన్చెరువు నియోజకవర్గం ఎన్ ఎం ఆర్ ట్రస్ట్ అధినేత నీలం మధు ముదిరాజ్ వెంటనే స్పందించి బొల్లారం మున్సిపాలిటీ ఎన్ ఎం ఆర్ యువసేన సభ్యులు ద్వారా 10000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది అందుకుగాను వారు నీలం మధు ముదిరాజ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## కౌన్సిలర్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో 29'న గర్భిణీలకు ఉచిత వైద్య శిబిరం

:బొల్లారం)
ఈనెల 29'వ తేదీన ఉదయం 9 గంటలకు బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని మల్లన్న ఆలయ సమీపంలో ఉదయం తొమ్మిది 9గంటల నుంచి మధ్యాహ్నం రెండుగంటల వరకు గర్భిణీలకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు బి.ఆర్.ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మమత ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ పువ్వాడ నయన్ రాజ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పువ్వాడ అపర్ణ ముఖ్య అతిథులుగా రానున్నట్లు చంద్ర రెడ్డి తెలిపారు. పారిశ్రామిక వాడకు చెందిన గర్భిణీలు ఈ శిబిరంలో పాల్గొని వైద్యుల సలహాలు సూచనలతో పాటు ఉచితంగా అందించే మందులను పొందవచ్చు అన్నారు. అదేవిధంగా క్యాంపులో రిజిస్ట్రేషన్ చేయించుకున్న గర్భిణీలకు వైద్యులు ఉచితంగా డెలివరీలు చేయనున్నట్లు తెలిపారు. ఈ శిబిరాన్ని కౌన్సిలర్లు, కోప్షన్ సభ్యులు, అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డ్ మెంబర్లు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# జహీరాబాద్ లో బిజెపి జెండా ఎగురడం ఖాయం


**- బీదర్ ఎమ్మెల్యే డాక్టర్ శైలేందర్ బెల్దే**




ఆగస్టు 28 జహీరాబాద్)జహీరాబాద్ గడ్డమీద బిజెపి జెండా ఎగురడం ఖాయం అని బీదర్ ఎమ్మెల్యే డాక్టర్ శైలేందర్ బెల్దే అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని బసవేశ్వర మండపంలో ఏర్పాటు చేసిన విలేకరులతో సమావేశానికి బీదర్ సౌత్ ఎమ్మెల్యేడాక్టర్ శైలేందర్ బెల్దే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.జహీరాబాద్ నియోజకవర్గం తో మాకు చాలా రకాలుగా సంబంధాలు వున్నాయని అన్నారు. జహీరాబాద్ లో గతంలో కన్న ఈ సారి బీజేపీ కి మంచి స్పందన ఉందన్నారు. జహీరాబాద్ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారు అని మేము తప్పక విజయం సాధిస్తాం అన్నారు. కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో రోడ్లు దుర్భర పరిస్థితిలో ఉన్నాయని అన్నారు.జహీరాబాద్ ప్రాంతంలో ఆసుపత్రిలో సరైన సదుపాయాలు లేక ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,సరిహద్దు ప్రాంతంలోని ప్రజలు దూర ప్రదేశాలకు వెళ్లవలసింది అన్నారు,నారింజ డ్యాం తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి, అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చిన ఇప్పటివరకు మరమ్మతులు చేయకపోవడం విడ్డూరమని రోడ్డు విస్తరణ చేయాలని కోరారు. నియోజకవర్గంలో ని చెరుకు రైతులకు అన్యాయం చేశారని వారికి ఆదుకోవాలని అన్నారు. నియోజకవర్గంలో యువత కు ఎంతమందికి ఉద్యోగులు కల్పించారని ప్రశ్నించారు. బారాస ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి అభివృద్ధి శూన్యం అన్నీ చురకలాంటించారు రాబోయే రోజులలో జహీరాబాద్ నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు దామోదర్ రాజనర్సింహ, జిల్లా అధికార ప్రతినిధి ,చింతల్ గట్టు సుధీర్ జిల్లా ప్రధాన కార్యదర్శి నౌబాద్ ,జగన్నాథ్, బీజేపీ మాజీ కిసాన్ మోర్చా అధ్యక్షుడు మల్లికార్జున్ పాటిల్ యువ మోర్చా కన్వీనర్ నరేష్ పాటిల్, మహిళ మోర్చా జహీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ జ్యోతి పండాల్ జగన్నాథ్ రెడ్డి, విజేందర్ రెడ్డి, సుదీర్ బండరి, ఆడివన్న, కొత్త కాపు వీరారెడ్డి,సురేష్ పూరి, సోమా అనిల్, వివిధ మండలాల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు


## పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జిల సమావేశంలో పాల్గొన్న యువ నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి

బొల్లారం/ పటాన్చెరు) పట్టణంలోని జి.ఎం.ఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నియోజకవర్గం'లోని సోషల్ మీడియా ఇన్చార్జిల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి తెలంగాణ రాష్ట్ర సాంకేతిక సేవా సమితి చైర్మన్ పాటిమీది జగన్ మోహన్ రావ్ ముఖ్య అతిథిగా హాజరై రానున్న ఎన్నికల నేపథ్యంలో పార్టీ కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకునేలా ఆయా ఇన్చార్జిలకు దిశా నిర్దేశం చేశారు. పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలు కార్యక్రమాలను సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, చైర్మన్లు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, బొల్లారం మున్సిపల్ నాయకులు చెన్నా , చక్రపాణి బొల్లారం మున్సిపల్ బి.ఆర్.ఎస్ పార్టీ బి.సి. సెల్ అధ్యక్షులు రాజు మాజీ ఎంపీటీసీ, నర్సింహా రాజు శేఖర్, సత్యనారాయణ నాగి రెడ్డి , శ్రీను , వెంకట్ , ధన్ రాజ్ సురేష్ కృష్ణ , మధు , సింహాచలం , రాజశేఖర్ , సందీప్ , సాయి శైలేష్ నవీన్ తదితర నాయకులు పాల్గొన్నారు.




## మెగా హెల్త్ క్యాంప్ కు చక్కని స్పందన

జహీరాబాద్)
జహీరాబాద్ పట్టణంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు సందర్భంగా మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు ఆదివారం జహీరాబాద్ పట్టణంలో ని గవర్నమెంట్ హాస్పిటల్ ప్రక్కన స్పర్శ స్కిన్ ఈ ఎన్ టి ఆస్పత్రిలో క్యాంప్ నిర్వహించారు. క్యాంప్ కు చక్కని స్పందన లభించింది.క్యాంప్ లో స్కిన్ చెవి ముక్కు గొంతు నొప్పులకు సంబంధించిన రోగులు పరీక్షలు చేసుకున్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలో ని మొగుడం పల్లి కోహిర్, న్యాలకల్, ఝరాసంగం మండలాల్లో ని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్పర్శ క్లినిక్ వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## మన ఇంటిభోజనం ఆద్వర్యంలో క్రీడా పోటీలు

చౌట్కూర్ )::సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల పరిధిలోని సుల్తాన్ పూర్ మన ఇంటి భోజనం రెస్టారెంట్ ఆద్వర్యంలో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీలు దిగ్విజయముగా ముగిసాయి. ఈ మెగా టోర్నీలో దాదాపు జిల్లా పరిధిలోని చెస్, క్యారమ్, ఖో-ఖో క్రీడాకారులు అదిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. చెస్ మరియు క్యారమ్ పోటీల విజేతగా జేఎన్టీయూ సుల్తాన్ పూర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, ఖో-ఖో మొదటి బహుమతి విజేతగా జహీరాబాద్ స్ట్రాంగ్ టైగ్ టీమ్, రెండవ బహుమతి విజేతగా చౌటకూర్ బిందుసాగర్ టీమ్ నిలిచింది. గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులతో పాటు మెమొంటోలను సుల్తాన్ పూర్ మన ఇంటి భోజనం రెస్టారెంట్ చైర్మన్ బిక్కనూరు నవ్య రాకేష్ చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూ సుల్తాన్ పూర్ ఫిజికల్ డైరెక్టర్ సునీల్ కుమార్ గౌడ్, అశోక్, భజరంగ్ ధళ్ గోరక్షక్ ప్రముఖ్ ప్రభు కుమార్ గౌడ్, మన ఇంటి భోజనం రెస్టారెంట్ సభ్యులు, యూనివర్సిటీ విద్యార్థులు, సంగారెడ్డి జిల్లా పరిధిలోని వివిధ మండలాల క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి బి ఆర్ ఎస్‌లోకి భారిగా చేరికలు

సిర్గాపూర్. )
బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాయంలో చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి,వారు ప్రవేశపెడుతున్న సంక్షేమపథకాలు నచ్చి మండలలోని ముభారకపూర్ గ్రామానికి చెందిన సుమారు 50మంది కాంగ్రేస్ కార్యకర్తలు స్థానిక యంయల్ ఏ,భూపాల్ రెడ్డి ఆద్వర్యంలో ఆదివారం బీఆర్ ఎస్ పార్టిలో చేరారు,ఈసంధర్భంగా యంయల్ ఏ మాట్లాడుతు నారాయణఖేడ్ నియోజకవర్గం మా ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధిచెందిందని ప్రతిగ్రామానికి రోడ్డు,కరెంటు,నీటి సౌకర్యం కల్పించింది కేసిఆర్ ప్రభుత్వమే అన్నారు.ప్రతిగడపకు ప్రభుత్వసంక్షేమపథకాలు నేరుగ లబ్దిదారుల ఖాతాలో చేరుతున్నాయని అన్నారు.కార్యకర్తలు భివృద్ధిని చూసి పార్టీలొ చేరుతున్నారని అన్నారు.మరోసారి నారాయణఖేడ్ లొ గులాభి జండా ఎగరడంఖాయమని అన్నారు.పార్టిలొ చేరిన కర్యకర్తలు ఈడ్గి రాజాగౌడ్,సాయాగౌడ్,నవ్ నాథ్ గౌడ్,కోస్గె సాఇలు,కీసరి సాఇలు,అబ్రహం,జానేశ్వర్,చీమల్ పాడ్ దత్తు తదితరులు చేరారు .ఈ కార్యక్రమంలో జడ్పిటీసి,జార మహిపాల్ రెడ్డి,టిఆర్ ఎస్ ఉపధ్యక్షులు సాయిలు,నాయకులు కాశిరాం తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో ఆందోల్ గడ్డమీద ఎగిరేది కాంగ్రెస్ జెండానే దామోదర్ త్రిష

చౌట్కూర్) 33వ రోజు పల్లె పల్లెకు మీ ఆడబిడ్డ ప్రోగ్రాంలో భాగంగా ఆదివారం రోజునా త్రిష చౌట్ కూర్ మండల పరిధిలోని న్యూ హాన్నపూర్ మరియు అంగడిపేట గ్రామాలలో గడపగడపకు తిరిగి కాంగ్రెస్ హయాంలో చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలను గురించి వివరించి చెప్పడం జరిగింది అదేవిధంగా వచ్చే ఎన్నికల్లో ఆందోల్ నియోజకవర్గం గడ్డమీద ఎగిరేది కాంగ్రెస్ జెండా అని రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ వస్తుంది అని ఎవరు అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని వచ్చేది కాంగ్రెస్ పరిపాలనే కాబట్టి ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతాయని పల్లె పల్లెకు మీ ఆడబిడ్డ ప్రోగ్రాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ కూతురు త్రిష అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నత్తి దశరత్ మరియు ఉపాధ్యక్షులు రామా గౌడ్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దళిత బంధు మీ ఇష్టం వచ్చిన వాళ్లకు ఇస్తారా - ఆందోళనలు చేసిన భీమ్ర గ్రామస్తులు

న్యూస్ కంగ్టి) సంగారెడ్డి జిల్లా,కేంద్రమైన కంగ్టి మండల్ భీమ్రా గ్రామం లో నిరాశనకు దిగిన భీమ్ర గ్రామస్తులు దళిత బంధు మీ ఇష్టం వచ్చిన వాళ్ళకి ఇస్తారా అంటూ గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న దళిత బంధు కార్యక్రమం దళితులకు అందుతలేదని భీమ్ర గ్రామస్తులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులకే దళిత బందు తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు దళిత బందు దళితునికి అంత లేదని జడ్పిటిసి ఎంపిటిసి సర్పంచ్ ఉప సర్పంచ్ మెంబర్ వాళ్లకి చెందుతుంది వాళ్ళే తీసుకుంటున్నారని దళితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,కంగ్టి మండల్, చుట్టుపక్కల అన్ని గ్రామాల్లో ,దళిత బంధు అందరికీ ఇవ్వాలని తెలియజేశారు, సీఎం కేసీఆర్ ఇస్తున్న దళిత బంధు దళితునికి ఉపయోగపడతాలేదని దళితునికి అందేటట్టుగా చేయాలని కంగ్టి మండల ప్రజలు కోరుకుంటున్నారు.



## మహానంది జర్నలిస్టులపై పెట్టిన

# అక్రమ కేసులు తొలగించేవరకు ఉద్యమం ఆగదు!.

**-6వ రోజుకు చేరుకున్న జర్నలిస్టుల దీక్షలు - దీక్షలను ప్రారంభించిన టిడిపి సీనియర్ నాయకులు ఎవి సుబ్బారెడ్డి.**

**-మద్దతు పలికిన కాంగ్రెస్ నాయకులు. -రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఖండే శ్యాంసుందర్ లాల్ సంచలన వ్యాఖ్యలు**














ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 27:

నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారానికి 6వ రోజుకు చేరుకున్నాయి. ఎపియుడబ్లుజె రాష్ట్ర కమిటీ సభ్యులు ఖండే శ్యాంసుంధర్ లాల్, ప్రింట్ మీడియా జిల్లా అధ్యక్షులు మధుబాబుల ఆధ్వర్యంలో 6వ రోజు దీక్షలో బందిఆత్మకూరు విలేఖరులు ఇస్మాయిల్,నాగరాజు, రంగస్వామి, ఆంజనేయులు, చంద్రబాబు, సుబ్బయ్య,మాబాషా, పాణ్యం విశాలాంధ్ర శ్రీనివాసులు, నంద్యాల లెజెండ్ శ్రీను, చంద్రుడు, సుబ్బయ్య, బాధితుడు మధులు పాల్గొన్నారు. సీనియర్ టిడిపి నాయకులు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఎవి సుబ్బారెడ్డి దీక్షలను ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బాబుల్లా తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ మహానంది మీడియా మిత్రులపై దాడి చేయడమే కాకుండా వారిపై తప్పుడు కేసులు పెట్టడం దారుణమన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో పిల్లర్ అయిన విలేఖరులపై దాడులకు పాల్పడడం విచారకరమని, ఇప్పటికయినా వారికి న్యాయం చేయాలని, తప్పుడు కేసులను ఎత్తివేయాలని కోరారు. ఎపియుడబ్లుజె దీక్షలకు నంద్యాల జిల్లా టిడిపి స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు, పెస్టిసైడ్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీంద్ర, చంద్ర మౌళి రెడ్డి, చిన్న బ్రహ్మయ్య నాగేంద్ర, హెూటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రఘువీర్, ఎపియుడబ్లుజె గౌరవాధ్యక్షులు, సలహాదారులు జనార్ధన్ రెడ్డి, శశి శేఖర్, కనకరాజు, ఎపియుడబ్లుజే జిల్లా కార్యదర్శి ఉస్మాన్ భాష, కమిటీ సభ్యులు, విజయ్, రాజ్ న్యూస్ స్టాపర్ మధు గౌడ్, హిదాయత్ తదితరుల మద్దతు పలికారు. సాయంత్రం కాంగ్రెస్ పార్టి రాష్ట్ర కార్యదర్శి చింతల మోహన్ రావ్, పట్టణ అధ్యక్షుడు చింతలయ్య తదితరులు పాల్గొని దీక్షలను విరమింపజేశారు. ఈ సందర్భంగా చింతల మోహన్ రావు మాట్లాడుతూ దేశానికి సరిహద్దుల్లో సైనికులు ఎంత ముఖ్యమో సమాజంలో ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలియజేస్తూ సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం కృషి చేస్తున్న పాత్రికేయులపై దాడి చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. తక్షణమే జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులను తొలగించాలని కోరుతూ పాత్రికేయులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కండే శ్యాంసుందర్ లాల్ మరియు నంద్యాల జిల్లా అధ్యక్షులు లక్ష్మీనరసింహ అలియాస్ మధుబాబులు మాట్లాడుతూ...నంద్యాల జిల్లా పాత్రికేయులపై దాడులు,అక్రమ కేసులకు నిరసనగా ఆరు రోజులుగా రిలే నిరాహార దీక్షలు నంద్యాల జిల్లా నంద్యాల కలెక్టర్ ఎదురుగా నిర్వహిస్తున్నామని ,

అయితే ఇప్పటివరకు వివిధ పార్టీ నాయకులు, వామపక్ష పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు,ప్రజా సంఘాలు,విద్యార్థి సంఘాలు మాకు సంఘీభావం తెలపడం జరిగిందన్నారు.

శాంతియుతంగా ఉద్యమం చేస్తున్నాం ఏమి చేతగాని వాళ్ళం అనుకుంటే చాలా తప్పు అని

ఈ శాంతియుత పోరాటం ఉగ్ర రూపం దాల్చకముందే జర్నలిస్టుల మనోభావాలు దెబ్బతిని వాళ్లు తీవ్రమైన ఉద్వేగానికి వెళ్ళకముందే మీరు కళ్ళు తెరుచుకోకపోతే రేపటినుండి మా ఉద్యమాన్ని తీవ్రతరం చేదలుచుకున్నాం అన్నారు.

అలాగే రెండు రోజుల్లో రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఉద్యమాన్ని ఉధృతం చేదల్చుకున్నాం అన్నారు.

ప్రజల సమస్యలను,రాజకీయ నాయకులు చేస్తున్న కార్యక్రమాలను,మరియు ప్రభుత్వాలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమాన్ని ప్రజలకు చేరవేస్తూ ఉన్న మేం మా సమస్యలపై ఉద్యమం చేస్తుంటే చులకన భావంతో చూడడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు?జర్నలిస్ట్ లు అంటే పనికిమాలిన వాళ్లుగా చూడడం ఏంటని మండిపడ్డారు.

జిల్లాలో ఉన్న ప్రతి ఒక్క జర్నలిస్టుకు నేను ఈ సందర్భంగా చెప్పేది ఒకటే ఈ రోజు మహానంది మండలం జర్నలిస్టుల పై దాడి జరిగవచ్చు??రేపు నాకు?? మీకు?? ఎవరికైనా జరగవచ్చు?? కాబట్టి ప్రతి ఒక్క జర్నలిస్టు ఈ ఉద్యమానికి సపోర్ట్ ఇస్తూ ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు.

ఉద్యమాన్ని తీవ్రతరం చేయకపోతే జిల్లాలో ఉన్న ప్రతి ఒక్క పాత్రికేయుడు ఇలాంటి కేసులు ఎదుర్కొనే పరిస్థితి వస్తుందన్నారు.

మనం అందరం ఇప్పటికైనా కళ్ళు తెరుచుకోకపోతే మన మనుగడే ప్రశ్నార్థకమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు.

ప్రభుత్వాలు దిగి రావాలంటే శాంతి యుతమైన పోరాటాలు మీకు చాలవా?? అంటే మేము ఏమైనా ఆత్మహుతి చేసుకోవాలనా అని ప్రశ్నిస్తూ? జర్నలిస్టులు ఆత్మహుతి చేసుకోవడానికైన సిద్ధంగా ఉన్నాం అన్నారు.

జర్నలిస్టులపై పెట్టిన తప్పుడు కేసులు మీరు తీసేయండి!! అదే పరిస్థితి మీకు వస్తే తెలుస్తుంది జర్నలిస్టులు చేస్తున్న దీక్షల గురించి చులకనగా మాట్లాడడం సరైన పద్ధతి కాదన్నారు.

ఆత్మహుతి చేసుకోవడానికైనా జర్నలిస్టులు సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా పోలీసులను హెచ్చరిస్తున్నానని అన్నారు.

జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసేంతవరకు ఈ పోరాటం ఆపే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.

సంబంధిత అధికారులు, జిల్లా కలెక్టర్ మరియు ఎస్.పి వెంటనే స్పందించి మీరు తగిన చర్యలు తీసుకోకపోతే ఈ ఉద్యమం రాష్ట్ర వ్యాప్తంగా రగులు కుంటుందని ఈ సందర్భంగా హెచ్చరించారు



